**బహ్రయిన్ తెలుగు కళాసమితి నిర్వహించిన ఉగాది సంబరాలలో భారత రాయబారి శ్రీ వినోద్ కురియన్ జాకోబ్ గారు ప్రసంగించిన వ్యాఖ్యలు (24 మే 2024)**

**REMARKS BY AMBASSADOR ON THE OCCASION "UGADHI 2024" ORGANIZED BY TELUGU KALA SAMITHI (24 May 2024)**

First let me start by congratulating the artists and master of ceremonies for the excellent conduct. It is a very lively crowd.

I think most of you were there when former Vice President Shri Venkaiah Naidu was here last year. I want to draw your attention to one thing what sir said. He said that you have a mother tongue then there is your other tongue. For me, Telugu is the other tongue.

బహ్రయిన్ తెలుగు కళాసమితి నిర్వహించే ఉగాది పండుగ సంబరాలకు నన్ను ఆహ్వానించడం, నేను చాలా గౌరవంగా భావిస్తున్నాను.

ముందుగా మీ అందరికీ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. ఈ ఉగాది కుటుంబాలని, బంధువులని, మిత్రులను మరియు ప్రపంచంలో తెలుగు మాట్లాడే అందరినీ కూడా ఒకటి చేసింది. ఇక జీవితం అన్ని రుచుల, అన్ని రసాల సమ్మేళనమని చెబుతుంది.

ఈ ఉగాది ఒక కొత్త వ్యవసాయ చక్రం మొదలవుతుందని చెప్తుంది, దానితో పాటు కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, కొత్త మిత్రులను కూడా పరిచయం చేస్తుంది.

మిత్రులారా, బహ్రయిన్ తెలుగు సముదాయం, భారతీయ రాయబార కార్యాలయానికి చాలా చాలా దగ్గర భాగస్వామి. ఈ రెండింటికీ చాలా విడదీయలేని బంధం ఉంది.

తెలుగు కళాసమితి, దాని గౌరవ అధ్యక్షులు శ్రీ హరి బాబు గారు ఎప్పుడు కూడా భారతీయ రాయబార కార్యాలయానికి చాలా సహాయ

పాత్రులు, ఏ అవసరం వచ్చినా కూడా, ముఖ్యంగా భారతీయ కార్మికుల విషయంలో, వాళ్ల సంక్షేమం గురించి, వాళ్లకు వచ్చే ఇబ్బందులు, వాటిని తీర్చడంలో భారతీయ రాయబార కార్యాలయానికి తోడుగా తెలుగు కళాసమితి ఎల్లప్పుడూ నిలబడింది. ఈ బంధం ఇంకా బలపడి భారతదేశాన్నీ, బహ్రయిన్ను ఇంకా దగ్గర చేయడంలో ఈ కళాసమితి ఇంకా పెద్ద పాత్ర పోషిస్తుందని నేను మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు, నమస్కారం.